క్లుప్తంగా

సూచనలు పాటిస్తే రైతులకు మేలు


రైతులకు సూచనలందిస్తున్న శాస్త్రవేత్తలు

చీరాల టౌన్: మొక్కజొన్న, మినుము పంటలు సాగు చేసే రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే పంటల సాగులో నష్టాలు రావని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎం.విజయనిర్మల, ఓబయ్య, సురేఖదేవీలు సూచించారు. మంగళవారం చీరాల మండలంలోని కీర్తివారిపాలెం గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న, మినుము పంటలను ఏడీఏ బి.ఎఫ్రాయిం ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం డీడీఏ, డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు పరిశీలించారు. మొక్కజొన్నలో తేమను గ్రహించే పూసా హైడ్రోసెల్ గుళికలు పిచికారీ చేయడం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. మినుములో ఎల్లా మొజైక్ వైరస్ ఆశిస్తే ఎసింటామిప్రిడ్ 2 గ్రాములను, డయా ఫెంత్రియాన్ 1.25 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రైతులు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు


గాయపడిన సూరిబాబు


మార్టూరు: జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన ఇసుకదరిశి సమీపంలో జరిగింది. 108 సిబ్బంది నాగేశ్వరమ్మ వివరాల మేరకు.. విజయవాడకు చెందిన గొలుసు సూరిబాబు తిరుపతి నుంచి ఆటో నడుపుకుంటూ విజయవాడ వెళ్తున్నాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో సూరిబాబు ఆటోను గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి బలంగా ఢీ కొట్టి వెళ్లిపోయింది. ప్రమాద ధాటికి రహదారిపై పడిన సూరిబాబు దవడ, గడ్డం ఎముకలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకొని సూరిబాబును మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కుర్చీలు, ర్యాక్‌లు అందజేత


ర్యాకులు, కుర్చీలు అందజేస్తున్న రోటరీ సభ్యులు

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం రోటరీ మాజీ అధ్యక్షుడు కొల్లి సురేంద్ర సౌజన్యంతో గురుకాయం యూపీహెచ్‌సీ పాఠశాలకు రెండు జింక్ ర్యాక్‌లు, రోటరీ అధ్యక్షుడు మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో జెడ్పీ హెచ్ పాఠశాలకు 10 కుర్చీలు బహూకరించారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చప్పిడి వీరయ్య, రోటరీ పూర్వ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, ఉబ్బా దేవపాలన, షేక్ అహమ్మద్ రఫీ, నర్రా శ్రీలక్ష్మి, పసుపులేటి ఆంజనేయులు, ఆళహరి హరిప్రసాద్, కొల్లి సురేంద్ర, నర్రా గోపాలరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలో గల అనాథ వృద్ధ శరణాలయంలో చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పోలు దాసు రామకృష్ణ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా క్లబ్ తరపున వృద్ధులకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. అనాథలను ఆదుకోవడం మానవతా ధర్మమన్నారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, డీవి సురేష్, శరణాలయం శాశ్వత కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు, లేళ్ల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ

చీమకుర్తి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో గోదాదేవి అమ్మవారికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీపద్మావతి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు సారె సమర్పించారు. అమ్మవారికి విశేష పూలు, పండ్లు, వెండి గంగాళం, సువర్ణ ముక్కెర, బొట్టు, కాటుక వారు సమర్పించిన సారెలో ఉన్నాయి. సారె సమర్పణకు తొలుత వేణుగోపాలస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా సారెను హరిహరక్షేత్రం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం


రేణిగంవరంలో రోగులకు బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది


అద్దంకి: జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ఎంపీపీడీవో వైద్య సిబ్బంది


అడివీధిపాలెంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

- జగనన్న ఆరోగ్య సురక్ష–2 ప్రారంభం
- గ్రామాల్లో విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష
- ఏర్పాట్లు చేసిన అధికారులు

అద్దంకి రూరల్/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల: ప్రజల ఆరోగ్యం కాపాడటం కోసమే ముఖ్య లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోంది. గతంలో మొదటి దశలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతమైంది. ఈక్యాంపుల్లో అనేక మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరింత ఉత్సాహంతో కొనసాగించేందుకు శ్రద్ధ చూపింది. సుమారు ఐదు నెలలపాటు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

➤ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అందరికీ ఆరోగ్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. జేపంగులూరు మండల పరిధిలోని రేణిగవరం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. శిబిరం నందు 268 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివచెన్నయ్య, చిన్న పిల్లల వైద్య నిపుణుడు సుధీర్, ఉపిరితిత్తుల వ్యాధి నిపుణుడు ఎస్ రాధాకృష్ణ, గ్రామ కార్యదర్శి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మూరబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

➤ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరమని ఎంపీడీవో దేవసేన కుమారి అన్నారు. మంగళవారం బొమ్మనంపాడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో సచివాలయాల వద్ద జరిగే ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. వీరిలో రోగ తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని ఆరోగ్య శ్రీ ఉన్న ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరంట్ల పద్మావతి, ఎంపీటీసీ కామేపల్లి నాగేంద్రమ్మ, వైద్య బృందం పాల్గొన్నారు.

➤ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు కార్పొరేట్ వైద్యంతో ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన క్యాంపులకు గ్రామాల వారీగా భారీగా స్పందన లభిస్తోందని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం పాతమల్లాయపాలెం సచివాలయం వద్ద జేఏఎస్ రెండో విడత క్యాంపును ప్రారంభించారు. షెడ్యూల్ ప్రకారం మే 7వ తేదీ వరకు 20 సచివాలయాల్లో జరిగే క్యాంపులను సద్వియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. గతంలో చూపించుకున్న కేస్ షీట్ల రిపోర్టులతో శిబిరానికి రావాలన్నారు. శిబిరంలో 311 మందికి వివిధ రకాల రీక్షలతో మందులు పంపిణీ చేశారు. వీరిలో ఇరువురిని ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. వైద్యాధికారులు షేక్ రమీజ్ అహమ్మద్, జీ. రవితేజ, వైష్ణవి, వైద్య సిబ్బంది ఈవోఆర్డీ సుమతి, సర్పంచ్ జే రాఘవరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మల్లాయపాలెంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

5 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష–2..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుంచి కొరిశపాడు మండలంలోని 15 పంచాయతీ పరిధిలో గల 12 విలేజ్ క్లినిక్‌లలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5న కొరిశపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో, 12వ తేదీ మేదరమెట్ల మార్కెట్ యార్డు ఆవరణలో, 19న పమిడిపాడు జెడ్పీహెచ్‌ఎస్, 23న దైవాలరావూరు జెడ్పీహెచ్‌ఎస్, 30న ఎంపీపీ స్కూల్ మేదరమెట్లలో ఫిబ్రవరి 6వ తేదీన పమిడిపాడు ఎంపీపీ స్కూల్, 13న ఎంపీయూపీ స్కూల్ తమ్మవరంలో 23న ఎంపీయూపీ స్కూల్ బొడ్డువానిపాలెం, 27న రావినూతలలో, మార్చి 5న తిమ్మనపాలెం జెడ్పీహెచ్‌ఎస్, 15న పీ.గుడిపాడు ఎంపీయూపీ స్కూల్, 22న రావినూతల పూర్ణకళా మండపం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, ఆశ వర్కర్లు, అన్ని పీహెచ్‌సీల డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ముందుగా ఇంటింటికీ వెళ్లి ఇంట్లో ఆరోగ్య సమస్యలను గుర్తించాలని ఎంపీడీవో సూచించారు.


మార్టూరులో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మార్టూరులో 212 మందికి వైద్య పరీక్షలు..

మార్టూరు: మండల కేంద్రమైన మార్టూరులో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమంలో 212 మంది రోగులను పరీక్షించారు. స్థానిక సచివాలయం–1లో వైద్యులు నవీన, ప్రణవీ, ప్రసన్న కుమార్‌లు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో జి. నితిన్, పంచాయతీ కార్యదర్శి మీరావలి, ఆరోగ్యమిత్ర అంజిరెడ్డి ఏఎన్‌ఎమ్‌లు, ఆశా వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

చినగంజాం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పేదలకు కారొరేట్ వైద్యాన్ని ప్రభుత్వం ఇందిస్తుందని ఎంపీడీఓ కే స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండలంలోని మోటుపల్లి పంచాయతీ అడివీధిపాలెం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో డాక్టర్ కే కీర్తి సరోజ్, డాక్టర్ బీ నాగేంద్రం, గైనకాలజిస్ట్ డాక్టర్ షణ్ముఖ్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ పృథ్వీ, ఈటీపీఆర్డీ ఎస్ వేణుగోపాల కృష్ణమూర్తి, జీ విజయప్రసన్న, సంతరావూరు పీహెచ్‌సీ సూపర్ వైజర్, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


మల్లాయపాలెంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

కారుఢీ, బైకిస్టుకు గాయాలు

బల్లికురవ: బైకును కారు ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం మేదరమెట్ల–నార్కెట్‌పల్లి నామ్ రహదారిలోని మండలంలోని కొప్పరపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో జరిగింది. అందిన వివరాల మేరకు.. ముండ్లమూరు మండలం రమణారెడ్డిపాలెం గ్రామానికి చెందిన రాయపూడి వెంకయ్య గ్రామం నుంచి బైకుపై బల్లికురవ మండలంలోని సూరేపల్లి గ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో సబ్‌స్టేషన్ సమీపంలోకి రాగానే వేగంగా కారు ఢీకొట్టింది. బైకుతో సహా వెంకయ్య రోడ్డు మార్జిన్‌లో నుంచి పది అడుగుల లోతు గుంతలోకి ఎగిరిద్దాడు. స్థానికుల సమాచారంతో అంబులెన్స్‌లో నరసరావుపేటలోని ప్రవేటు వైద్యశాలకు చికిత్సకు తరలించారు.

ఆంజనేయులు మృతి బాధాకరం


ఆంజనేయులు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సునీత

చీరాల టౌన్: దేవినూతల గ్రామాభివృద్ధికి కృషి చేసిన దేవినూతల గ్రామ మాజీ సర్పంచ్ బుర్ల ఆంజనేయులు (70) మృతి బాధాకరమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ బుర్ల ఆంజనేయులు మంగళవారం వేకువజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పశ్చిమ ప్రకాశాన్ని ఆదుకోవాలి

ఒంగోలు సెంట్రల్: తీవ్ర వర్షాభావంతో ఉన్న పశ్చిమ ప్రకాశాన్ని ఆదుకోవాలని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పీవీ శివా రెడ్డి అన్నారు. ఒంగోలు అతిథి గృహంలో మంగళవారం కేంద్ర, మత్స్య కార పశుసంవర్ధక మంత్రి పురుషోత్తం రూపాలాను కలిశారు. యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి అసెంబ్లీ ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న విషయాలను వివరించారు.

ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు


న్యూ ఇయర్ వేడుకల్లో కేక్ చేసిన ఎమ్మెల్యే కరణం బలరాం


హనిమిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఎస్పీ ప్రసాదరావు

చీరాల: నూతన సంవత్సర వేడుకలను మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లోని నాయకులు పూలమాలలు, స్వీట్లు, కేక్‌లతో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. చీరాల ఆర్డీవో పి.సరోజినిరెడ్డి, తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో కె.నేతాజీ, సబ్ రిజిస్ట్రార్ రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ పి.సురేష్‌బాబు, మున్సిపల్ డీఈ ఐసయ్య, పీఆర్ డీఈ శేషయ్య, ఆర్అండ్‌బీ డీఈ నరసింహులు, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి, మున్సిపల్‌వైస్ చైర్మన్ బి.జైసన్‌బాబు, ఎస్సైలు జనార్దన్, సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కె.వెంకటరావు, బి.అనీల్, కె.అరుణ్, ఎం.లలిత, పట్టణాధ్యక్షుడు కోంద్రు బాబ్జి, రూరల్ అధ్యక్షుడు అంకాళరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కేశవులు, పార్టీ నాయకులు డి.జయరాం, బిట్రా శ్రీను, సుబ్బారావు, సుభానీ, సురేష్, సాంబశివరావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు దగ్గర చేయాలి..

అద్దంకి: ప్రభుత్వ పథకాలను డ్వాక్రా మహిళలకు దగ్గర చేసే విధంగా వెలుగు అధికారులు పనిచేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయనను నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపీఎంలు, ఏసీ, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. చీరాల డీఎస్పీ ప్రసాదరావు హనిమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట అద్దంకి సీఐ తదితరులు ఉన్నారు.


హనిమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వెలుగు అధికారులు


ఎమ్మెల్యే బలరాంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆర్డీవో సరోజనిరెడ్డి


ఎమ్మెల్యే బలరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సైలు జనార్దన్, సురేష్

విద్యాభివృద్ధికి అన్ని విధాల చేయూత


ఉచిత ట్యూషన్ల ప్రారంభంలో మాట్లాడుతున్న మస్తాన్‌రావు

చీరాల టౌన్: విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు విశ్వమానవ సంక్షేమ సంఘం అన్ని విధాలుగా చేయూతనందిస్తుందని ఆ సంఘం వ్యవస్థాపకుడు పి.మస్తాన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో విశ్వమానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటుగా తమ సంస్థ ద్వారా ట్యూషన్లు ఏర్పాటు చేసి చదువులో రాణించేందుకు కృషి చేస్తున్నామన్నారు. శివారు కాలనీలతో పాటుగా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఉచిత ట్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్యూషన్లకు వచ్చే విద్యార్థులకు విద్యాసామగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జి.ఏసురత్నం, ఎ.శ్రీనివాసరెడ్డి, కోఆర్డినేటర్ పూలి నిరంజన్, సంఘం సభ్యులు పద్మనాభం, పీటర్‌పాల్, తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వేటపాలెం: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్య మాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. సంఘం సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం సంఘం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊటుకూరి కోటిస్వామి గుప్తా, సెక్రటరీ మాజేటి వెంకటసుబ్బారావు, ట్రెజర్ నారాయణ నాగభూషణం, గుడివాడ వేణుగోపాల్, ప్రత్తి ముత్తుకుమరన్, శ్రీరామ్ గోర్ధన్, ప్రతి వెంకట సుబ్బారావు, గొడవర్తి రామకృష్ణ, చుండూరి గాయత్రి, అమరా సునీత పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ


అద్దంకిలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహశీల్దార్


ఏపీటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

అద్దంకి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ జీవీ సుబ్బారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు పి. తిరుపతి రెడ్డి, ఆర్ఐ శంకర్, ఏఎస్ఓ అమర్‌నాథ్, వీఆర్‌వో ఎం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..

చీరాల అర్బన్: ఏపీటీఎఫ్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం ఎంఈఓ–1 పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈఓ–2 సుధారాణిలు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిత్యం ఏపీటీఎఫ్ నిత్యం పోరాటం చేస్తుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు చుక్కా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి.నాగమల్లేశ్వరరావు, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మజ, జిల్లా కౌన్సిలర్లు సుశీల స్వామి, కార్యవర్గసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు బహూకరణ


సీసీ కెమెరాలు బహూకరిస్తున్న దాత

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని పాలిమేర వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలోని వీర ప్రతాప అంజనేయ అన్నదాన సత్రానికి రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యుడు సోమేపల్లి రామ్మోహనరావు సీసీ కెమెరాలు బహూకరించారు. ఆయన సతీమణి లక్ష్మీకాంతం జయంతి పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం రూ.30 వేల విలువ కలిగిన సీసీ కెమెరాలను సత్రంలో ఏర్పాటు చేశారు. రామ్మోహనరావును రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కరికమలేశ్వరరావు, కార్యదర్శి జెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి చుండి సాంబశివరావు, సభ్యులు వత్సవాయి రాఘవరాజు, గోరంట్ల నాగేశ్వరరావు, పులఖండం బద్రిరెడ్డి,వెంకటరెడ్డి, పాలపర్తి బ్రహ్మరెడ్డి, సింహాద్రి వెంకటేశ్వరరెడ్డి, బాచిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి అయోధ్య శ్రీరాముడి అక్షతలు


ఆహ్వాన పత్రాలను అందిస్తున్న కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాల

చీరాల అర్బన్: అయోధ్య రామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ చీరాల శాఖ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షతలను ప్రతి ఇంటికి అందించే కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. స్థానిక బోస్‌నగర్‌లోని వీరాంజనేయస్వామి దేవాలయం నుంచి కొట్లబజారు వరకు సాగిన కార్యక్రమంలో అయోధ్య రామమందిర ఫొటో, కరపత్రాలు, అక్షతలను, జైశ్రీరామ్ స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అలానే పేరాలలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలానే మంగళవారం చీరాల మండలం వాడరేవు గ్రామానికి వచ్చిన కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాల చేతుల మీదగా అక్షతలను మహిళలకు అందించారు. వాడరేవు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అందించారు. కార్యక్రమంలో న్యాయవాది బందారుపల్లి హేమంత్‌కుమార్, మువ్వల వెంకటరమణారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్–2 శిఖాకొల్లి రామసుబ్బులు, తడవర్తి చంద్రశేఖర్, కె.మహేష్, చుండూరి అశోక్‌కుమార్, నాసిన మణికుమార్, వేముల వెంకటేష్, తులసి తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గంలో హనిమిరెడ్డి పర్యటన

అద్దంకి: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారని పార్టీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. సంతమాగులూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మంజూరైన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.30 గంటలకు శింగరకొండలో అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.00 గంటలకు అద్దంకి మున్సిపల్ ఆఫీసు ఆడిటోరియంలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ, 1:30 గంటలకు 8వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమంలో పాల్గొంటారని కార్యాలయం తెలిపింది. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నోట్ పుస్తకాలు పంపిణీ


నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో

అద్దంకి రూరల్: స్థానిక సత్రంబడిలో నిర్వహిస్తున్న భవిత కేంద్రం విద్యార్థులకు ఉపాధ్యాయుడు జగన్నాథం బాబురావు అందించిన నోట్‌పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లను భవిత కేంద్రం ఉపాధ్యాయుడు ఇట్టా రామారావు అధ్యక్షతన ఎంఈవో బీ. సుధాకరరావు అదజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు కేవీ పోలిరెడ్డి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కొంగర శ్రీనివాసు, పాలపర్తి యోనా, సాంబశివరావు, ఆయా లక్ష్మీ పాల్గొన్నారు.